కాంగ్రెస్‌లో చేరిన షేక్ సలీం

విశాలాంధ్ర-తాడికొండ : వైసీపీకి చెందిన మైనార్టీ సంఘ నాయకులు షేక్ సలీం శనివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. తాడి కొండ నియోజకవర్గ అభ్యర్థి చిలక విజయ్‌కుమార్ సమక్షంలో తాడికొండ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సలీం అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు షేక్ అలీ, షేక్ రహంతుల్లా, కాకాని నాగేశ్వర రావు, మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

పీవోలు, ఏపీవోలకు శిక్షణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ఎన్నికల విధులు కేటాయించబడిన పీవోలు, ఏపీవోలకు ఈ నెల 15, 16 తారీఖులలో తొలి విడత ట్రైనింగ్‌ను ఏసీ కళాశాల నందు నిర్వహించనున్నట్లు నగర కమీషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ) కీర్తి చేకూరి శనివారం తెలిపారు. విధులు కేటాయించబడిన తేదీలలో విధిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సూర్యదేవర జగన్మోహన్‌రావు కుటుంబ సభ్యుల సౌజన్యంతో గుంటూరు నగరంలోని చుట్టుగుంట సెంటర్ నందు ఉన్న కళాభారతి రెసిడెన్షియల్ అంధుల పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల అవసరాల నిమిత్తం నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం శనివారం చేపట్టారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ దృష్టిలోపం గల పిల్లలను చేరదీసి, వారికి విద్యాబుద్ధులతో పాటు వసతి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్న యాజమాన్యానికి, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మానవ కుటుంబ సభ్యులు కృష్ణప్రసాద్, ఉమామహేశ్వరరావు, ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : మానవుడు అంతరిక్షంలోకి ప్రవేశించి నేటికి 62 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించే స్టికర్స్‌ను అందజేశారు. ఎం.జస్వంత్, మహేష్, మహిరా, అఖిల్, సిరాజ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.క్లబ్ కార్యదర్శి జి.శాంతమూర్తి మాట్లాడుతూ యూరిగగారిన్ మొట్టమొదటిసారిగా అంతరిక్షంలోకి ఎవరు వెళ్ళని మార్గంలో ప్రవేశించి తిరికి క్షేమంగా భూ వాతావర ణంలోకి వచ్చి అందరిని ఆశ్చర్యపరిచాడన్నారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఎస్ఎం సుభాని సాహితీ కిరణం సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు : సాహితీ కిరణం మాస పత్రిక (హైదరాబాద్) ఆధ్వర్యంలో గుంటూరు రూరల్ పొత్తూరు గ్రామంలో జరిగిన సాహితీ సభలో పాల్గొని కవితా గానం చేసిన ఎస్ఎం సుభానిని సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, నేటి నిజం సంపాదకులు బైసా దేవదాసు, పట్టాభి కళా పీఠం అధ్యక్షులు తూములూరి రాజేంద్రప్రసాద్, ప్రముఖ నాటక రచయిత విడుదల సాంబశివరావు, ప్రముఖ కథా రచయిత వడలి రాధాకృష్ణ, పెద్దూరి వెంకటదాస్, తంగిరాల చక్రవర్తి శాలువాతో సత్కరించారు. ఈ సభలో కేవీఎల్ఎన్ ప్రసన్నకుమారి పుస్తకం సాహితీ సకలం, బైసా దేవదాసు రాసిన ఆలోచనల ఆవిష్కరణ పుస్తకం ఆవిష్కరణ జరిగింది. కథా, కవితల పోటీల్లో విజేతలకు బహు మతులు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జమదగ్ని, షేక్ కాశింబి, తాటికొల పద్మావతి, సయ్యద్ జానీ బాషా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-మేడికొండూరు: మేడికొండూరు మండలం భీమినేనివారి పాలెం సమీపంలోని వై సి ఆర్ కోల్డ్ స్టోరేజ్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సిరి పురం గ్రామానికి చెందిన ముప్పాళ్ళ హరికృష్ణ 35సం భీమినేని వారిపాలెం గ్రామం నుండి మేడికొండూరు వైపు ద్విచక్ర వాహ నంపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో హరికృష్ణ అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడు పాడి గేదెల మేపుకొని జీవనం సాధిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం మేపు కోసం గేదెలను విడవగా అవి ఇంటికి రాకపోవడంతో గేదెలను వెతుక్కునేందుకు బయలుదేరిన హరికృష్ణకు మృత్యువు రూపంలో వచ్చిన వాహనం ఢీకొనగా హరికృష్ణ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మేడికొండూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఆర్ఎంలో రీసెర్చ్ స్కాలర్ సమ్మేళనం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం మొట్టమొదటి రీసెర్చ్ స్కాలర్ సమ్మేళనం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై రీసెర్చ్ స్కాలర్ సమ్మేళనం ప్రారంభించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ రంజిత్ తాతా పర్యవేక్షణలో జరిగిన ఈ సమ్మేళనానికి వివిధ యూనివర్సిటీల నుంచి 150 మందికిపైగా పరిశోధక విద్యార్థులు హాజరై తమ అనుభవాలు, పరిశోధన వివరాలు పంచుకున్నారు. ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి మాట్లా డుతూ పరిశోధనల అభివృద్ధికి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చేస్తున్న కృషి ప్రశంసనీయ మన్నారు. ఈ సందర్భంగా రీసెర్చ్ స్కాలర్‌కు పలు సూచనలు చేశారు. పలువురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం (విజయవాడ) వైస్‌చాన్సలర్ డాక్టర్ బాబ్జి, విజయవాడ ప్లానింగ్ స్కూల్ డైరెక్టర్ శ్రీకొండ రమేష్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్‌ఛాన్స లర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరాలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ తొలి రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌ను ప్రారంభించి మంచి సంప్రదాయానికి తెరతీసి ందని ప్రశంసించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్, పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

సూర్యం జీవితం ఆదర్శనీయం

– ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరంలో అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గోగినేని సూర్యం జీవితం నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. సీపీఐ గుంటూరు నగర మాజీ కార్యదర్శి గోగినేని సూర్యం 22వ వర్ధంతి సభ గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లా డుతూ కమ్యూనిస్టు పార్టీలో ఒక సాధారణ కార్యకర్తగా తన ప్రయాణం మొదలుపెట్టి అంచ లంచెలుగా ఎదుగుతూ కార్మికుల పక్షాన, ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి గాను, రాష్ట్ర సమితి సభ్యునిగాను, పొగాకు కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గాను అనేక పదవులను అధిరోహించారని గుర్తుచేశారు. గుంటూరు నగరంలోని అతి పెద్ద విద్యా కేంద్రమైన పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌కు చైర్మన్ గాను, కరస్పాండెంట్‌గా కూడా తన సేవలను అందించారన్నారు. కార్మికుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహిస్తూ ఎంతటి క్లిష్టమైన సమస్య ఎదురైన అత్యంత చాకచక్యంగా ఆ సమస్యను పరిష్కరించేవారని, కార్మికుల, ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేసి విజయాలు సాధించారని తెలిపారు. సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ కామ్రేడ్ గోగినేని సూర్యం ఆశయాలు సాధించడం అంటే రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న ప్రజాభక్షక ప్రభుత్వాలను గద్దెదించడమేనని అన్నారు. ఇండియా కూటమి గుంటూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్‌ను గెలిపించుకోవడానికి మనమందరం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల సత్యనారా యణ, నగర కార్యవర్గ సభ్యులు జి.సురేష్ బాబు, రావుల అంజిబాబు, మంగా శ్రీనివాసరావు, చల్లా మరియదాస్, నగర సమితి సభ్యులు జంగాల చైతన్య, నూతలపాటి చిన్న, పి.జగన్నాథం, ఆకిటి రామ చంద్రుడు, కూరాకుల రాంప్రసాద్, యోగయ్య పాల్గొన్నారు.

సీఎం ఇంటి పక్కన వంతెనే నిర్మించలేకపోయారు

విశాలాంధ్ర-తాడేపల్లి : సీఎం ఇంటిపక్కనే ఉన్న వంతెననే నిర్మించలేకపోయారు. మళ్లీ వైసీపీని గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తారని యువనేత నారా లోకేష్ ప్రశ్నించారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి క్రిస్టియన్ పేట రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరికి ఈ ఎన్నికలు చాలా కీలకం. కార్పొరేషన్‌ను మనపై బలవంతంగా రుద్దారు. దీంతో పన్నుల భారం పెరిగింది. కానీ మౌలిక సదుపాయాలను మాత్రం కల్పించలేదు. ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో కూడా గంజాయి విచ్చల విడిగా దొరుకుతోంది. ఎన్నికల ప్రచారం కోయంబత్తూరు వెళ్తే అక్కడ కూడా ఏపీ గంజాయి లభిస్తోందని చెబుతున్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో గంజాయికి చెక్ పెడతాం. గంజాయి సరఫరా చేసేవారిని కట్ డ్రాయర్లతో కటకటల్లో పెడతాం. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ పేట వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్ల పట్టాలు అందించాలని, నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి, ఉద్యోగాలు కల్పించాలని, స్మశానానికి ప్రహరీగోడ నిర్మించాలి. పేదలకు ఇళ్లు నిర్మించాలి. పుష్కరాల సమయంలో ఇళ్లు కోల్పోయిన వారిని ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తా, పుష్కరాల సమయంలో ఇళ్ళు కోల్పోయిన వారికి కొంతమందికి ఇళ్లు నిర్మించామని, మిగతా వారికి కూడా న్యాయం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు, జంగాల వెంకటేష్ పాల్గొన్నారు.

వైసీపీ, టీడీపీలు రెండు రాష్ట్రాన్ని దోపిడి చేశాయి

విశాలాంధ్ర-మంగళగిరి : వైసీపీ, టీడీపీ రెండు పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దోపిడి, లూటీ చేశాయని బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర రామచంద్ర యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎంటీఎంసీ పరిధిలోని హ్యాపీ రిసార్ట్స్‌లో శనివారం మంగళగిరి నియోజకవర్గ బీసీవై పార్టీ నాయకులు, బీసీ సంఘాలు, కుల, ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2014 నుంచి 2019 వరకు టీడీపీ ఆ తర్వాత 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వాలు పాలన చేశాయని, కానీ రాష్ట్ర ఈ నెల 18వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించి నామినేషన్ వేయటం జరుగుతుందని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా రాజ్యాధికారం కోసం బీసీవై పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి మంగళగిరి నియోజకవర్గ మేనిఫెస్టోని విడుదల చేయడం జరిగింది. బీసీవై పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ఆర్కా విద్యా సంస్థల విజయ పరంపర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఇంటర్ ఫలితాలలో ఆర్కా విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయ పరంపర కొనసాగిస్తున్నట్టు విద్యాసంస్థల డైరెక్టర్స్ వి.అనిల్ కుమార్, పి.వాసుబాబు, డీన్ శ్రీనివాస్ శనివారం తెలిపారు. మొదటి సంవత్సర ఫలితాలలో 98.4 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సర ఫలితాలలో 99.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో డి.సాయి సుమన్వి 470 మార్కులకుగాను 464, 460 మార్కులు పైబడి 10 మంది, 450 మార్కులు పైబడి 47 మంది విద్యార్థులు, బైపీసీ విభాగంలో అక్షయ రెడ్డి 440మార్కులకు గాను 432 మార్కులు, 8 మంది విద్యార్థులు 425 మార్కులు పైబడి సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభా గంలో మద్దూరి యశస్విత 1000 మార్కులకు గాను 987 మార్కులు, 975 మార్కులకు పైబడి 14 మంది, 950 మార్కులు పైబడి 87 మంది విద్యార్థులు, బైపిసిలో రావినూతల శామ్యూల్ నతన్ 1000 మార్కులకు గాను 983 మార్కులు, 12 మంది విద్యార్థులు 975 మార్కులకు పైబడి, 28 మంది విద్యార్థులు 950 మార్కులు పైబడి సాధించారని తెలిపారు. విద్యార్థులకు, తల్లితండ్రులకు, అధ్యాపకులకు డైరెక్టర్లు, డీన్ అభినందనలు తెలియజేశారు.

బోరుగడ్డ ఫిర్యాదుకు స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గత సంవత్సరం ఏలూరు బస్టాండ్ సమీపంలో జరిగిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడిన తీరుపై ఎస్సీ వర్గానికి చెందిన వాలంటీర్ ఏలూరు ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన ఎస్పీ పవన్ కళ్యాణ్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విషయంపై వైసీపీ నాయకులు బోరుగడ్డ అనిల్ కుమార్ న్యూఢిల్లీలోని నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ పవన్ కళ్యాణ్ పై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చెయ్యాల్సిందగా ఏలూరు పోలీసు సూపరింటెండెంట్ కి ఆదేశాలు జారీ చేసినట్టు అనిల్ కుమార్ శనివారం తెలియజేశారు. రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీఎస్సీ కమిషన్‌ను కోరారు.

వివేక విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర- తెనాలి : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షా ఫలితాలలో అగ్రగామిగా నిలచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం వివేక జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ ఇంటర్ యంపిసి లో కె.శ్రీహాసిని 990 మార్కులతో రాష్ట్ర స్థాయిలో వివేక కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేశారు. ఆర్.యస్.చంద్ర కాంజలి, వైష్ణవిలు 988 మార్కులు, కె.అనుదీప్తి, యన్ సిరివెన్నెల 987, సీహెచ్ స్నేహ, వెంకట్‌లు 986, షేక్ రహనా, నస్రీన్‌లు 985 మార్కులు సాధించారు. మొత్తం 15 మంది విద్యార్థులు 980 మార్కుకు పైగా సాధించి ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో దుర్గాప్రసాద్, కబీర్‌లు 464, ఆర్ట్స్ గ్రూపులో సిహెచ్ గురులావణ్య రాష్ట్ర స్థాయిలో 490 మార్కులు, సీనియర్ ఇంటర్‌లో 45 మంది 90శాతం పైగా మార్కులు సాధించిన వారిని, వారి తల్లిదండ్రులను వివేక డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ కె.రామరాజు, గుత్తా వెంకటరత్నంలు మెమొంటోలతో శాలువాలతో సన్మానించారు. వీరనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మార్కులు తెచ్చుకోవడం, అభినందనీయమని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అభినందించారు. వారికి ప్రోత్సాహాన్ని ఇస్తున్న తల్లిదండ్రులను కూడా అభినందించారు. కార్యక్రమంలో సిఇఓ ఉదయకిరణ్, వివేక మహిళా కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, కో-ఆర్డినేటర్ షెహనాజ్ బేగం, ఐఐటి డీన్ యస్.శ్రీనివాస్, వాసంతి, మురళి, రాంబాబు, బాబూరావు, ఠాగూర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాలు

విశాలాంధ్ర-తెనాలి : డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని తెనాలి సూర్య శిల్పశాల, కంచర్లపాలెం బ్రాంచిలో శనివారం అంబేడ్కర్ విగ్రహాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో 2 అడుగల నుండి 29 అడుగుల ఎత్తు గల విగ్రహాలు ఏర్పాటు చేసినట్టు శిల్పశాల నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్షలు తెలిపారు. భారత ఆర్థిక రాజధాని బొంబాయిలో ప్రతిష్టించేందుకు తయారు చేస్తున్న కాంస్య విగ్రహాన్ని కూడా ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తాము మొదట తెలంగాణ కోసం రూపొం దించిన కుర్చీలో కూర్చుని రాజ్యాంగాన్ని రూపొందిస్తున్న విగ్రహం తమకు ప్రత్యేకంగా పేరు తెచ్చిపెట్టిందని చెప్పారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో ఆ విగ్రహాలు ప్రతిష్ఠించేందుకు ఆయా ప్రాంతాల వారు తీసుకువెళ్ళారని చెప్పారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు కూడా విగ్రహం పంపడం జరిగిం దని తెలిపారు. విగ్రహాల తయారీలో తమ సంస్థకు ప్రత్యేక గుర్తింపు వుందని శిల్పులు తెలిపారు.

సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లాలోని గుంటూరు పశ్చిమ, తూర్పు, ప్రత్తి పాడు, మంగళగిరి నియోజకవర్గా లకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు కీలక నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో శనివారం వైసీపీలో చేరారు. నంబూరు బైపాస్ నైట్ స్టే పాయింట్ వద్ద వైసీపీలో చేరిన వీరికి ముఖ్యమంత్రి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు సాంబశివరావు, రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ టీవీ రావు, టీడీపీ నుంచి జిల్లా కన్వీ నర్ బైరా అజయ్‌బాబు, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగగౌడ్, మైనారిటీ నేత షేక్ షాజిత్, జనసేన రాష్ట్ర కన్వీనర్ వీరశెట్టి సుబ్బారావులతో పాటు కాంగ్రెస్ పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ వైసీపీలో చేరిన వారిలో ఉన్నారు. ప్రజా హక్కుల జేఏసీ గౌరవ సలహాదారులు, ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు షేక్ జియా వుర్ రహ్మాన్ కూడా వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

అధికారంలోకి రాగానే ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుతా

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : అధికారంలోకి రాగానే ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుతానని అవ్వా తాతలకు ఒకటవ తారీఖున పెన్షన్లు అందజేస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. స్థానిక మారుతీ హాల్ సెంటర్లో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడులో రైతులు పరిస్థితి అధ్వాన్నంగా ఉందని యువత ఉపాధి లేక కూలీలుగా మారుతున్నారని ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖున జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారంలోకి రాగానే ఈ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి డస్ట్ బిన్‌లో పడేయాలని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని జగన్ అధోగతి పాలు చేశారని, ప్రత్తిపాడులో రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని, ఐటీ పరిశ్రమలు లేక యువతకి ఉపాధి లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏటుకూరు రోడ్‌లో రూ.20 కోట్లు ఖర్చుపెట్టి సభ పెట్టాడని అయినా జనం రాలేదన్నారు. అమరావతి రాజధాని అయితే ప్రత్తిపాడులో భూములు విలువ పెరుగుతుందని, రైతుల జీవన స్థితి బాగుంటుందన్నారు. గుంటూరు ఛానల్ పొడిగించి రైతుల సమస్యలు తీరుస్తానన్నారు. కాకుమాను మండలంలోని కొన్ని గ్రామాలకు ప్రత్తిపాడు మండలంలోని కొన్ని గ్రామాలకు నీటి వసతి కల్పిస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ఆయన అనుచరులు చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-మంగళగిరి : వైసీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 14వ రోజు నంబూరు నుంచి శనివారం ప్రారంభమై నాగార్జున యూనివర్సిటీ, కాజా టోల్ గేట్ దగ్గరకు చేరుకుంది. అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు జగన్‌మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. టోల్ గేట్ నుంచి కాజా చిన్నకాకాని వై జంక్షన్ పాత మంగళగిరి మీదుగా సాగుతున్న బస్సు యాత్రకు అడుగడుగునా ప్రజలు జననీరాజనం పట్టారు. హైవేపై ప్రజలకు అభివాదం చేస్తూ బస్సు యాత్ర ముందుకు సాగుతూ సీకే కన్వెన్షన్‌కు చేరుకుంది.

బీసీల అభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నతుడు బీపీ మండల్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ 42వ వర్ధంతి సభ స్థానిక అమరావతిరోడ్డు చిల్లీస్ హోటల్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాస రావు పలువురు నాయకులతో కలిసి బీపీ మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నతుడు బీపీ మండల్ అని కొనియాడారు. దేశ వ్యాప్తంగా తిరిగి బీసీల స్థితిగతులపై అధ్యాయం చేసి 40 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలపరచటకై, బీసీ సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. బహుజన్ మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్‌సింగ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, బీపీ మండల్ 40 డిమాండ్లు అమలు పరచటకై, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈమని ఉమామహేశ్వరరావు, కొణిదం మురళీకృష్ణ, వట్టికూటి సాంబయ్య, నిడముక్కల రాంబాబు, వట్టికూటి ఉపేంద్ర పాల్గొన్నారు.

నేడు ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక రింగురోడ్డు, సిద్ధార్థ గార్డెన్స్‌లో ఆది వారం ఆర్య, వైశ్య ఆత్మీయ సమ్మేళనం-ఎన్డీఏ కూటమి జిల్లా అభ్యర్థుల పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుఆహ్వాన కమిటీ సభ్యులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర తెలిపారు. శనివారం స్థానిక పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా ఎన్డీఏ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు హజరవుతున్నట్టు తెలిపారు. 35వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ మాట్లాడుతూ అభ్యర్థుల పరిచయంతో పాటు, ఆర్యవైశ్య సమస్యలను అభ్యర్థుల దృష్టికి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా బివ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావే శంలో ఆహ్వాన కమిటీ సభ్యులు కొత్తూరు వెంకట్, వలివేటి కృష్ణ, ఏల్లూరి వెంకటే శ్వర్లు, అల్లం శేఖర్, కొట శేషగిరి, అల్లం సత్యనారాయణ, అన్నవరపు చక్రి, సురేష్, వెచ్చా కృష్ణమూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్‌కు రాజీనామా చేసిన డాక్టర్ సేవకుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత దశాబ్ద కాలంగా ఆమ్ ఆద్మీ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా వివిధ రాష్ట్ర స్థాయి పదవులు నిర్వహించిన డాక్టర్ టి.సేవ కుమార్ ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేశారు. రానున్న ఎన్నికలలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోటీ చేయనందున, తాను తప్పనిసరిగా మూడోసారి పోటీ చేయాలని నిర్ణయించుకున్నందువల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పార్టీ తనకు కల్పించిన అవకాశాలకు ధన్యవాదాలు తెలియజేశారు. తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం గురించి త్వరలో ప్రకటిస్తానన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

జొన్న గెలుపుకు కాంగ్రెస్ కృషి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్, నాయకులను శనివారం ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్న శివశంకర్ కలిశారు. ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గెలుపుకు కాంగ్రెస్ పార్టీ పనిచేయాలని కాంగ్రెస్ నాయకులను శివ శంకర్ కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి జొన్న శివశంకర్ విజయానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. శివ శంకర్ భారీ మెజార్టీతో గెలుపొందటానికి నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శివ శంకర్ మాట్లాడుతూ ఇండియా కూటమి అన్ని రాజకీయపక్షాలన్నీ కలిసి రైతాంగ సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర వహించే విధంగా మానిఫెస్టో తయారు చేసిందన్నారు. తనను గెలిపిస్తే నగరపాలక సంస్థలో అధికంగా ఉన్న ఇంటి పన్నుల భారం తగ్గిస్తామన్నారు. నియోజకవర్గంలో పోరంబోకు, రైల్వే స్థలాలు, ఫారెస్ట్ భూములలో నివాసం ఉంటున్న వారికి పట్టాలిప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జేవీ రాఘవులు, పి.బాలకృష్ణ, ఎస్ఎస్ చెంగయ్య, వై.కమలాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కూర్మాల రాధిక, నాయకులు గోలి సాంబశివరావు, కురగంటి చిక్కయ్య, గుడిపాటి అర్జునరావు, బుల్లా సమర్పణ కుమార్, పోలుమట్ల దేవకుమార్, కంతేటీ తేజ, కట్టెపోగు రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ఎన్ని మారినా పోలీస్ సిబ్బంది జీవితాలలో మార్పులేదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎంత పెరిగిన గొర్రెతోక బెత్తెడే అనే చందాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కింది స్థాయి పోలీస్ సిబ్బంది పరిస్థితి తయారయ్యిం దని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఆర్‌పీసీ)వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఎన్నిమారినా పోలీస్ సిబ్బంది జీవితాలలో మార్పు లేదని, చేసే ఉద్యోగం 24 గంటలు అయినా రాష్ట్రంలో మిగతా డిపార్ట్‌మెంట్‌లలో 8 గంటలు ఉద్యోగం చేసే ఉద్యోగులతో సమానంగా లేని వేతనాలు, జీత భత్యాలు పోలీస్ సిబ్బంది జీవితాలను మరింతగా ఎక్కిరిస్తున్నాయని నిరాశచెందారు. రాష్ట్రంలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో తప్పించి మిగతా శాఖలలో పని చేసే ఉద్యోగులకు ఇంటి దగ్గర నుంచి ఆఫీసుకు వెళ్ళి తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకునే వెసులుబాటు ఉంటుందని, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అలా కుదరదని, నిత్యం బందోబస్తులు, జిల్లాలు దాటి అసెంబ్లీ సమావేశాలకు వీఐపీల కార్యక్రమాలకు బందోబస్తు డ్యూటీలు నిమిత్తం వెళ్ళాల్సి ఉంటుందన్నారు. పోలీస్ సిబ్బంది వారి భార్య పిల్లలను వదిలి ఒక నెలలో సుమారుగా 15 నుంచి 20 రోజులు వరకు వేరే ప్రదేశాల్లో పోలీస్ సిబ్బంది డ్యూటీలు నిర్వహిస్తుంటారని, దీని వలన పోలీస్ సిబ్బంది వారి భార్యా పిల్లలు, కుటుంబ సభ్యులకు పూర్తి న్యాయం చేయలేక మానసిక క్షోభకు గురవుతున్నట్లు తెలిపారు. దీని వలన అనేక మంది పోలీస్ సిబ్బంది బలవంతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు లేకపోలేదన్నారు.

మత్తు పదార్థాలకు హబ్‌గా గుంటూరు తూర్పు : సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ హయాంలో గంజాయి మత్తుపదార్థాలకు హబ్‌గా గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ముస్తఫా మార్చేశారని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో సాయికృష్ణ మాట్లాడుతూ గుంటూరు తూర్పులో ప్రతి పదిమంది యువత విద్యార్థుల్లో 5 మంది గంజాయికి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారిపోయి అసాంఘిక శక్తులు కొన్ని ప్రాంతాల్లో చలామణి అవుతుంటే ఎందుకు తూర్పు శాసనసభ్యులు ముస్తఫా నిమ్మకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారో పోలీసులు ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారో తూర్పు ప్రజానీకానికి సమాధానం చెప్పాల్సిన అవసర ముందన్నారు. రానున్న రెండు నెలలు ఎమ్మెలే ముస్తఫాకు చిత్తశుద్ధి ఉంటే గంజాయి డీలర్లు స్మగ్లర్లు ఎవరో గుర్తించి నార్కోటిక్ కేసులు పెట్టి నగర బహిస్కహరణ చెయ్యాలి లేకుంటే ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తూర్పు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు షేక్ అఫ్రోజ్, మస్తాన్ రావణ్, షేక్ నాగుల్ మీరా బాబు తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో చీకటి ఘట్టం జలియన్‌వాలాబాగ్ మారణహోమం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్ బహిరంగ ప్రదేశంలో నిరాయుధులైన భారతీయులపై బ్రిటీష్ సైనికులు అత్యంత దారుణంగా కాల్పులు జరిపి వందలాది మందిని శవాల గుట్టగా మార్చిన సంఘటన దేశ చరిత్రలో చీకటి ఘట్టమని సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'దేశ చరిత్రలో మాయనిమచ్చ జలియన్ వాలాబాగ్ ఉదంతం'పై శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీఎస్ మూర్తి మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్ మారణకాండ జరిగి నేటికి 105 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ మారణ కాండలో అనేక వందల మంది మరణించటమే కాకుండా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని తెలిపారు. ఈ సంఘటనతో భారతదేశ ఆధునిక చరిత్ర ఒక మలుపు తిరిగిందని, భారతీయులలో స్వాతంత్ర్య స్ఫూర్తిని మరింత బలపరిచిందన్నారు. భగత్‌సింగ్ విప్లవకారుడిగా మారటానికి ఈ సంఘటన ఒక కారణమని, అమృతసర్‌లోని జలియన్ వాలాబాగ్ స్థలం ఇప్పుడు ఒక జాతీయ స్మారక చిహ్నం అన్నారు. సీనియర్ విశ్లేషకులు పి.ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వం ఆ రోజుల్లో రౌలత్ అనే చట్టం పేరుతో భారతీయులను అణచివేయటానికి, ఆంగ్ల పాలకులకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని నిర్బంధించటానికి దాడులు చేయటాన్ని నిరసిస్తూ జలియన్ వాలాబాగ్‌లోని ఒక తోటలో 20వేల మంది ప్రజలు సమావేశమయ్యారని, ఆ సమావేశంపై ఎటువంటి హెచ్చరిక లేకుండా కాల్పులు జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. కాల్పుల తరువాత చనిపోయిన వారిని, గాయపడిన వారిని నిర్దాక్షిణ్యంగా వదిలేసి వెళ్ళిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటరత్నం, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

కలెక్టర్ ఆధ్వర్యంలో ఈవీఎంల తరలింపు

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న గోడౌన్‌లలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)లను తొలి విడత ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ అనం తరం సంబంధిత ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా తరలించే ప్రక్రియను శనివారం పరిశీలించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు రాండమైజేషన్ ప్రక్రియకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో గీతమ్స్ కళాశాల సంచలనం

విశాలాంధ్ర-వినుకొండ : శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో గీతమ్స్ మహిళ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో కంచర్ల కావ్య 1000/ 974 మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం లో జి.సుస్మిత 456 మార్కులు, టి. కుసుమాంజలి 453 మార్కులు సాధించటం జరిగిందని కళాశాల కస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 45 మంది గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలతో సాధించిన అసాధారణ ఫలితాలే అందుకు నిదర్శనం అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఎంసెట్, జేఈఈ మెయిన్స్, నీట్‌లలో అత్యుత్తమ ర్యాంకులే లక్ష్యంగా విద్యాబోధన ఉంటుందని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

సింగర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర-వినుకొండ : ఈ నెల 8వ తేదిన సాగర్ కాలువల నీటిని విడుదల చేయగా, వినుకొండ ప్రజలకు తాగునీరు కొరకు సింగర చెరువు ను పూర్తి స్థాయిలో నీటితో నింపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ, వినుకొండ సింగర చెరువును సాగర్ జలాలతో పూర్తి స్థాయిలో నింపుతున్నామని తెలిపారు. ఇప్పటికే విను కొండలోని నీటి సమ స్యను పరిష్కారానికి అనేక విధాలుగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో సాగర్ జలాలను నింపుకోగలుగుతు న్నామని, మండుటి ఎండాకాలంలో కూడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంతగా నీటి సరఫరా పై శ్రద్ధ చూపే మా పై నీరు లేవని, నీరు ఇవ్వాలేదని దుష్ప్రచారాలు చేస్తున్న తెలుగు దేశం పార్టీ వారికి ఈ సింగర చెరువు నీరు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. అన్ని మంచి నీటి చెరువులను నింపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సొంత పార్టీలో నమ్మని నేతను ప్రజలు నమ్ముతారా?: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : భవిష్యత్‌పై సొంతపార్టీలో నమ్మకం కలిగించలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని 5కోట్లమంది ప్రజలు ఎలా విశ్వసిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు. నమ్మి ఓటేసిన ప్రజలతో పాటు, వెంట నడిచిన వారందర్నీ నిలువునా ముంచబట్టే ఎవరూ వైకాపాలో ఇమడలేక బయటమార్గాల కోసం ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం కూడా వినుకొండ తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగాయి. విను కొండ ఒకటో వార్డు వెన్నపూస కాలనీకి చెందిన 20 వైసీపీ కుటుంబాలు టీడీపీ పార్టీలో చేరాయి. ఎన్నికల ప్రచారంలో ఉన్న జీవీ ఆంజనేయులు సమక్షంలోనే వారంతా తెలుగుదేశం తీర్థం పుచ్చు కున్నారు. మరీ ముఖ్యంగా గడిచిన అయిదేళ్లలో పల్లెల అభివృద్ధికి వైకాపా పూర్తిగా గాలికి వదిలే సిందని, పంచాయతీలకు చెందిన వేల కోట్ల రూపాయుల నిధుల మళ్లింపులతో కనీస అవసరాలకు కూడా ఇబ్బందిపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన చిన్న చిన్న హామీలు కూడా నెరవేర్చలేక, వైకాపా తరఫున ఓట్లడగడానికి మొహం చెల్లక క్షేత్రస్థాయి నేతలంతా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు.

జగన్‌ను నమ్మడానికి జనం ఎవరూ సిద్ధంగా లేరు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : సీఎం జగన్‌రెడ్డిని నమ్మడానికి జనం సిద్ధంగా లేరని, అందుకే మేమంతా సిద్ధం అట్టర్‌ఫ్లాప్ అని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీ.వీ ఆంజనేయులు. గుంటూరు, పల్నాడు జిల్లాల వ్యాప్తంగా ఎక్కడా పట్టుమని పదిమంది రాని రోడ్‌షోలు, దిక్కులేక జగన్ బస్సే దిగని దుస్థితులే అందుకు సాక్ష్యమని చురకలు వేశారు. మేమంతా సిద్ధం సభలకి మొదట్లో బ్లూ మ్యాట్‌లు, గ్రీన్ మ్యాట్‌లతో మేనేజ్ చేసినా జగన్ రెడ్డి అసలు సత్తా ఏమిటో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాస్పందన అందరి కళ్లకు కట్టిందన్నారు. శనివారం వినుకొండ ఒకటో వార్డులోని కల్యాణ పురి కాలనీలో తనయుడు హరీష్‌తో జనసేన రాష్ట్ర నాయకుడు నిశ్శంకర శ్రీనివాసరావు కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెదే పాని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే మళ్లీ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సమస్యల లేకుండా చూస్తాం

విశాలాంధ్ర-రెంటచింతల : ఎండలు మండిపోతు న్నాయి. మార్చి ప్రారంభంలోనే తాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. బోరు బావుల్లో ఇటీవల భూగర్భ జలాలు లోతుకు పడిపోవడంతో అందులో నుంచి నీరు అరకొరగా రావడంతో గ్రామాల్లోకి పూర్తి స్థాయిలో నీరు చేరడం లేదు. వేసవి ఆరంభం కావడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్న ఈ తరుణంలో పరాశక్తి యాజమాన్యం వారు ముందుకు వచ్చి గోలి, మల్లవరం, జెట్టిపాలెం గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సప్లై చేయడం సంతోషంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతు న్నారు. నీటి సమస్య లేకుండా చూస్తామని పరాశక్తి యాజమాన్యం తెలిపారు.

ఎస్సీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-మాచర్ల: ఎస్సీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని ఎన్డిఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు, మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ పాలనలో ఎస్సీలకు తీరని నష్టం జరిగిందని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఎస్సీలను నిండా ముంచారన్నారు. వైసీపీ ప్రభుత్వం మాదిరిగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసే ప్రసక్తే లేదన్నారు. నాటి చంద్రబాబు పాలనలో ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి కోసం 26 పథకాలు ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వం ఆ పథకాలను పూర్తిగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి పాలనా తప్పిదాలను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించడం కళ్ళారా చూసామన్నారు. మాస్క్ అడిగి నందుకు దళితుడైన డాక్టర్ సుధాకర్ ను అవమానించి అక్రమ కేసులు బనాయించి ఆయన మృతికి కారణమైం దని వాస్తవం కాదా అన్నారు. మాచర్ల నియోజక వర్గంలో ఎస్సీలకు పదవులు కట్టబెట్టి అధికారం మాత్రం ఇవ్వలేదని విమర్శించారు ఎస్సీ వర్గీకరణ గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైదరాబాదులో జరిగిన బహిరంగ సభలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ పై మొట్టమొదటి సారిగా మాట్లాడింది తెలుగుదేశం పార్టీ అని ఆయన చెప్పారు. నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని ప్రతి మండలంలో ఎస్సీ మాదిగ ఎస్సీ మాలలకు ప్రత్యేక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు తన సొంత నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పోరాడి ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతో కృషి చేయాలని వారు కోరారు. సమావేశంలో కుర్రి శివారెడ్డి, ధారు నాయక్, కొమెరా దుర్గారావు, ఓర్సు క్రాంతి కుమార్, మేకల దాసు, సాతులూరి కుమార్, మామిడి రవి, పేరువాళ్ళ పుల్లారావు, మాచర్ల వాసు, బొల్లెద్దుల ప్రకాష్, లెనిన్ బాబు, బొల్లెద్దుల బాబు, మాచర్ల బాబు, కొమ్ము సంతోష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ మరోసారి ప్రభంజనం సృష్టించ బోతుంది : ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, అనిల్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్రంలో వైసీపీ రానున్న ఎన్నికలలో మరో సారి ప్రభంజనం సృష్టించపోతుందని ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరసరావు పేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌లు అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ గత రెండు రోజులుగా పల్నాడు జిల్లాలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్‌యాత్ర వినుకొండలో ప్రారంభమైన ఒక ప్రభంజనం లాగా జరిగిందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎంతో మంది ఎండను కూడా చూసుకోకుండా ప్రతి గ్రామంలో స్వాగతం పలికిన తీరు మరోసారి తాము అధికారం లోకి రాబోతున్నమన దానికి నిదర్శనం అని అన్నారు. పిడుగురాళ్లలో సభకి వెళ్లే మార్గంలో పొద్దున్న మొదలు పెడితే రాత్రి 10:30 గంటలకి కూడా ప్రతి గ్రామం జంక్షన్‌లో నిలబడి ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారని, 2019 మరోసారి 2024 లో కూడా రిపీట్ కాబోతోంది జగన్మోహన్ ముఖ్యమంత్రి అవుతు న్నారన్నారు. శుక్రవారం రాత్రి గుంటూరులో జోరు వర్షంలో కూడా జరిగిన బహి రంగ సభ కూడా విజయవంతమైందని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా కూట మిని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. పిఠాపురం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవబో తోంది పవన్ కళ్యాణ్ ఈసారి కూడా ఓటమిపాలవుతాడని జోస్యం చెప్పారు.

గ్రామాల్లో చెరువులు నీటితో నింపండి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్లతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. నాగార్జున సాగర్ నుండి వచ్చే వాటర్‌ని విలేజ్‌లో చెరువులోకి నింపేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మల్లేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యర్థులను చూసి ఓటు వేయండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రానున్న ఎన్నికలలో సత్తెనపల్లి అసెంబ్లీ, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీచేస్తున్న వైసీపీ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను చూసి ఓటు వేయాలని ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కోరారు. శనివారం విశ్రాంత ఉద్యోగులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సభకు రిటైర్డ్ హెడ్ మాస్టర్ బొడ్డు రామారావు అధ్యక్షత వహించారు. కన్నా మాట్లాడుతూ ఉద్యో గులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వ చర్యలను గుర్తుంచుకోవాల న్నారు. ఇచ్చిన మాట తప్పి ఉద్యోగులను సీపీఎస్ విషయంలో జగన్ మోసం చేశారన్నారు. అనేక ఉద్యోగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రానున్న ఎన్నికలలో తాను జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న సందర్భ ంలో సహకరించాలని కోరారు. ఉద్యోగులకు అన్ని వేళలా అండగా ఉంటానన్నారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు పురుషోత్తం, కోటగిరి పోతులూరయ్య, వెంకటాద్రి, జక్కుల నారాయణ, పార్టీ నాయకులు దరువూరీ నాగేశ్వరరావు, కంబాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మకోటలో టీడీపీ నేతపై వైసీపీ మూకల దాడి

విశాలాంధ్ర-రెంటచింతల: మండల పరిధిలోని తుమ్మకోట గ్రామంలో టీడీపీ మైనార్టీ నేత పఠాన్ జలీల్ ఖాన్ పై శు క్రవారం రాత్రి గ్రామ వైసీపీ మూకలు కర్రలతో దాడి చేసిన ఘటనలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలో ఈనెల 10న ఇఫ్తార్ విందుకు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరైన నేపథ్యంలో జలీల్ ఖాన్ కార్యక్రమానికి భారీ జనసమీకరణ చేశాడు. దీనిపై ఆగ్రహించిన వైసీపీకి చెందిన రషీద్, కుతుబ్దీన్, హుస్సేన్ భాషా, మాబు సుభానిలు మసీద్ సెంటర్లో రాత్రి వేళ నిలబడిన జలీల్ ఖాన్ పై కర్రలతో దాడి చేసి గాయపరిచారు. ఘటనలో అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో అతనిని ప్రైవేట్ వాహనంలో మాచర్ల ప్రభుత్వా సుపత్రికి తరలించారు. కాగా దాడి చేసిన వారిలో హుస్సేన్ బాషా, మాబు సుభానిలు గ్రామ వాలంటీర్లు గా పనిచేస్తుండటం గమనార్హం.

శ్రీ వివేకానంద విద్యా సంస్థల విజయభేరి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఇంటర్మీడి యట్ ఫలితాలలో శ్రీ వివేకానంద విద్యా సంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయభేరిని మోగిం చారు. సీనియర్ విభాగంలో కోమలి-981 మార్కులతో ప్రథమ స్థానం, వై.రిపిక-961, టి. వెంకటేశ్వర రావు-949, జూనియర్ విభాగంలో ఘట్టమనేని తేజ-459 మార్కులతో ప్రథమ స్థానం, దూళ్ళ మణికంఠ-453, సీహెచ్. అశోక్-451, కె.దేవి-451, హరిహరన్-450, ఎం.సాయి తేజ-450 మార్కులతో విజయం కేతనాన్ని ఎగుర వేశారు. వివేకానంద విద్యా సంస్థల చైర్మన్ వి.దుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎన్.శిరీషలు విజేత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎం.వీరబాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ధూళిపాళ్ల నరేంద్రకి బ్రహ్మరథం

విశాలాంధ్ర-పెదకాకాని: మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో పొన్నూరు నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భగా గ్రామస్తులు పలు సమస్యలకు ఆయన దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారంలోకి రాగానే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు జనసేన సమన్వయ కర్త వడ్రాణం మార్కండేయులు బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులకు చాక్లెట్ ఇచ్చి నెక్లెస్ కాజేసిన జగన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి : జగన్ ప్రభుత్వం దళితులకు చాక్లెట్ ఇచ్చి నెక్లెస్ కాజేసిందని జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. శనివారం తన కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సభకు మాల సంఘం నాయకులు రామాంజ నేయులు అధ్యక్షత వహించారు. కన్నా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ జగన్ సొంతగా సారాయి వ్యాపారం చేస్తూ ప్రజల ప్రధానంగా దళితుల ధన, ప్రాణాలను దోచుకొంటు న్నడన్నారు. నవరత్నాల పేరుతో దళితులను మోసం చేసి వారికి రాజ్యాంగం కల్పించిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసాడన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను స్వాహా చేసి దారి మళ్లించి దళితులకు తీరని ద్రోహం చేసిన ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డిదేనన్నారు. దేశంలో దళితుల కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని వారిపైనే ప్రయోగిం చిన దుర్మార్గమైన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. ఇసుక, సారాయి మాఫియాలతో వేల కోట్ల ప్రజాధనం దోచుకున్నా రని తీవ్రంగా విమర్శించారు. దళిత డాక్టర్‌లను చిత్రవధచేసి, దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన రాక్షస ప్రభుత్వం పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏడాదికి రెండు వేల పెన్షన్ చంద్రబాబు ఇచ్చాడని దానిని ఐదు సంవత్సరాలు సాగదీసి కేవలం మూడు వేలు చేశారన్నారు. అమ్మవడి పేరుతో డబ్బులు వేసి పప్పు, ఉప్పు, నూనె వంటి సరుకుల ధరలను ఆకాశానికి పెంచి ప్రజల సొమ్ము దోచుకున్నాడన్నారు. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు మేళం భాగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలను జగన్ మోసగించినంతగా ఇప్పటివరకు ఏ ప్రభుత్వం మోసం చేయలేదన్నారు. సమావే శంలో మాల సంఘాల నాయకులు గోళ్ల అరుణ్ కుమార్, ఆశీర్వాదం, రాజశేఖర్, పూజల వెంకట కోటయ్య, యెల్లినేడి రామస్వామి, ఆళ్ళ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో ఆదిత్య కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర-మాచర్ల: ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఫలితాల్లో పట్టణానికి చెందిన ఆదిత్య ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ యనమదల వెంకట్రామయ్య మాట్లాడుతూ శుక్ర వారం ప్రకటించిన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు టౌన్‌ఫస్ట్‌గా నిలిచి ప్రభంజనం సృష్టించార న్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం లైవ్ స్టాక్ మేనేజ్మెంట్ అండ్ డైరింగ్ కోర్సులో మునుపెన్నడూ లేని విధంగా 475 మార్కులతో పల్నాడు జిల్లాలో మొదటి ర్యాంకుతో విద్యార్థిని బండారు రూతు గ్రేస్ నూతన చరిత్ర సృష్టించిందన్నారు. అదేవిధంగా ఎల్ఎంఅండ్‌డి కోర్సులో జె భువనశ్రీ 464, బి నాని 449 సాధించారు. ఎం.ఎల్.టి విభాగంలో కోట వంశీ 440 మార్కులు సాధించగా ఎం.పి.హెచ్. డబ్ల్యు విభాగంలో వాడ పల్లి స్వాతి 440 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌గా నిలిచారన్నారు. క్వాలిఫైడ్ అధ్యాపకులచే ఉత్తమ బోధనను అదించడమే తమ కళాశాల లక్ష్యమన్నారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరె క్టర్లు సూరె కొండలు, లక్ష్మయ్య అభినందించారు.

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజీ ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ శనివారం తెలిపారు. కొద్ది రోజుల క్రితం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితా లలో తమ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 80.41 శాతం, మొదటి సంవత్సరంలో 63 శాతం ఉత్తీర్ణత సాధించినారని అన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీలో గోపు శివకోటేశ్వరమ్మ 470 మార్కులకు గాను 455 మార్కులు, బైపీసీలో మాచర్ల హరిత 440 మార్కులకు గాను 411 మార్కులు, సీఈసీలో ఓర్సు శివకుమార్ 500 మార్కులకు గాను 454 మార్కులు సాధించారని అన్నారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ విభాగంలో ఎంపీసీలో గోపు అమృతవర్షిణి 1000 మార్కులకు గాను 970 మార్కులు, బైపీసీలో నందిగం ఝాన్సీరాణి 1000 మార్కులకు గాను 938 మార్కులు, సీఈసీలో మండవ సామ్రాజ్యం 1000 మార్కులకు గాను 890 మార్కులు, ఎంఈసీలో గోగుల శ్రీలేఖ 1000 మార్కులకు గాను 525 మార్కులు సాధించారని అన్నారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

బ్రహ్మారెడ్డిని గెలిపించాలని టీడీపీ నేతల ప్రచారం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించా లని ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జనసేన నేతలు కోరారు. విజయ పురి సౌత్‌లో శని వారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మం నిర్వహించారు. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి టీడీపీ పథకాలపై స్థానికులకు వివరించారు. టీడీపీ నేతలు మాట్లాడుతూ మాచర్లలో టీడీపీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమ న్నారు. రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెట్టాలంటే చంద్రబాబు సీఎం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో విజయ పురి సౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంటేశ్వర్లు చౌదరి, సత్తిబాబు, ఆదెపు కోటయ్య, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, సిహెచ్ అప్పలరాజు, రామ్ చంద్, పవన్ కుమార్, శివ,రావుల శ్రీను, బాషా, రాజేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం..

విశాలాంధ్ర-రెంటచింతల : పలు సందర్భాల్లో ఫోన్లు పోయాయి అని రెంటచింతల పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా శనివారం 3 మొబైల్ ఫోన్‌లను ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు రెంటచింతల ఎస్.ఐ నారా యణరెడ్డి తెలిపారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సులభంగా గుర్తించవచ్చునని తెలిపారు. సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేయడంలో కీలకపాత్ర పోషిం చిన ఎస్ఐ కె వి నారాయణరెడ్డి కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా తమ ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ నారాయణరెడ్డి సూచించారు.

ఇంటర్ ఫలితాలలో వేద సంచలనం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఇంటర్ ఫలితాలలో వేద జూనియర్ కళాశాల సంచలన విజయాలు సాధించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.సైదా నాయక్ తెలిపారు. జూనియర్ ఇంటర్ నర్సింగ్ విభాగంలో గుండాల మహేశ్వరి 478 మార్కులతో పల్నాడు జిల్లా టాపర్‌గా నిలిచారన్నారు. 451 బి.రిభ్కా జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ విభాగాలలో 82 శాతం ఫలితా లలో పట్టణంలో కళాశాల అగ్రగామిగా నిలిచిందన్నారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో 87 శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అత్యధిక ఫలితాలు సాధించిన సందర్భంగా కళాశాల వద్ద బాణాసంచా కాల్చి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలో ఈపూరు మండలం ఇనిమెళ్ళ గ్రామం నుండి వినుకొండలో వైసీపీ నుంచి 5 కుటుంబాలు శుక్రవారం రాత్రి టీడీపీలోకి చేరారు. వీరందరినీ వినుకొండ నియోజక వర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి జీ.వి ఆంజనేయులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజక వర్గం లోని బొల్లాపల్లి మండలం గండిగనుమల గ్రామ సివారు లోని పైతండా గ్రామం తెలుగు దేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో శనివారం వైసీపీ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. వీరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు.

రైతు సంఘ నాయకులు వెంకటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు శని వారం గుండె నొప్పితో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలు వేసిన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, అత్తిమల రమేష్, బెల్లంకొండ మీరయ్య, రాంబాబు, భాష్యం నరసయ్య, బెల్లం కొండ రామ్ గోపాల్‌రావు, భాష్యం ఆంజనేయులు, తెల్ల బాబు రావు, వడ్లమూడి అప్పారావు, సర్పంచ్ రాజు తదితరులు పాల్గొని వారి కుటుం బ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లా డుతూ స్థానిక సమస్యలపై రైతుల సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి మృతి చెందటం బాధాకరమన్నారు.

రామకృష్ణారెడ్డికి బ్రహ్మరథం

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని కోలగుట్ల గ్రామంలో వైఎస్సార్ సీపీ మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరి గిన సంక్షేమం గురించి వివరించారు. మీ ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని, తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, బుల్లబ్బాయి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుటుంబం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శని వారం శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు సతీమణి బొల్లా ఆది లక్ష్మి, వారి కుమార్తె వార్డుల్లో పర్యటించారు. ప్రతి గడపకు వెళు తూ, ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ, వారి కుటుంబలో ఒకరిగా వారి కష్ట సుఖాలను తెలుసుకుంటూ, వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ప్రజల్లో ముందుకు సాగారు. అలాగే 8వ వార్డు నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు కోడలు బొల్లా స్వప్న 8వ వార్డు లో పర్యటించారు. ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ఎమ్మెల్యేగా గెలవాలని, అందుకు మీ సహాయ సహకారాలు ఓటు రూపంలో ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు.

ఉపాధి కూలీ మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని లింగం గుంట్ల గ్రామంలో ఉపాధి పను లకు వెళ్లిన వెనుజర్ల బాబు సంఘటనా స్థలంలో స్పృహతప్పి పడిపోయాడు. దీంతో అతడిని పెదకూరపాడు గవర్నమెంట్ హాస్పి టల్ తరలిస్తుండగా, మార్గమధ్యంలో చనిపోయాడు. విషయం తెలుసు కున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మేదర మెట్ల స్వమిత్ర గంగినేని చిన్న, పార్టీ నాయకులు సందర్శించి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. మృతదేహానికి ఏపీటీ కోటేశ్వరరావు నివాళులర్పించారు

తుమ్మకోటలో ఆరుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని తుమ్మకోటకు చెందిన ఆరుగురు వైకాపా నేతల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కెవి నారా యణరెడ్డి తెలిపారు. ఇటీవల మాచర్ల తెదేపా ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి రెండుసార్లు తుమ్మకోట పర్యటించ టంతో ఆగ్రహంతో వైకాపా నేతలు శుక్రవారం రాత్రి తెదేపా నేతలు పఠాన్' జలీల్ ఖాన్, షేక్ చాందిబాషాలను విచక్షణా రహితంగా కర్రలు, రాడ్లలతో దాడికి పాల్పడిన సంగతి పాఠకులకు విదితమే. తలకు బలమైన గాయాలు కావటంతో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. జిలీలా ఖాన్ ఫిర్యాదు మేరకు గోరిబుడే సైదాతో పాటుమరో అదుగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. తుమ్మకోటలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు.